A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006

9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 188 శనివారం 10 ఫిబ్రవరి 2024 పేజీలు 4. వేల :4 /

## నాడు వాజ్ పేయి.. నేడు మోదీ..

# భారతరత్న రికార్డులు.!





ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 09:

మరో రెండు నెలల్లో సార్వత్రిక ఎన్నికల జరగనున్నాయి. ఇలాంటి కీలక సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు.కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. 15 రోజుల వ్యవధిలోనే ఐదుగురు ప్రముఖులకు భారత్ రత్న అవార్డు ప్రకటించారు. దేశ చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించారు. ఇలా యావత్ దేశం దృష్టిని తనవైపు తిప్పుకుంటున్నారు. అటు అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభించి ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఇలా భిన్న వ్యూహాలతో మోదీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. హ్యాట్రిక్ విజయమే టార్గెట్ గా పెట్టుకున్నారు.

15 రోజుల వ్యవధిలో ఐదుగురు ప్రముఖులకు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను మోదీనే స్వయంగా ప్రకటించారు. వారిలో మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్, మాజీ ఉప ప్రధాని ఎల్ కే అద్వానీ, బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్ ఉన్నారు. వారితో పాటు ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కు ఈ గౌరవం దక్కింది.తాజాగా పీవీ నరసింహారావు, చౌదరి చరణ్ సింగ్, ఎంఎస్ స్వామినాథన్ కు భారత రత్నను మోదీ ప్రకటించారు. రెండు వారాల క్రితం ఎల్ కే అద్వానీ, కర్పూరీ ఠాకూర్‌కు భారత రత్నను ప్రకటించారు.

వాజ్ పేయి హయాంలో..

1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం అత్యధికంగా నలుగురు ప్రముఖులకు భారత రత్న పురస్కారం ప్రకటించింది. ఒకే ఏడాది నలుగురికి భారత రత్న ప్రకటించడం అదే తొలిసారి. అప్పుడు జయ ప్రకాష్ నారాయణ్, అమర్త్యసేన్, గోపీనాథ్ బోర్డోలోయ్, పండిట్ రవి శంకర్ కు భారత్ ప్రదానం చేశారు. ఇప్పుడు ఏకంగా ఐదుగురికి మోదీ ప్రకటించి రికార్డు బ్రేక్ చేశారు.

మోదీ హయాంలో..


2015లో అటల్ బిహారీ వాజ్‌పేయి, మదన్ మోహన్ మాలవీయ, 2019లో ప్రణబ్ ముఖర్జీ, నానాజీ దేశ్‌ముఖ్, భూపెన్ హజారికీ భారత్ రత్న ఇచ్చారు.

2024లో కర్పూరి ఠాకూర్, లాల్ కృష్ణ అద్వాణి, చౌదరి చరణ్ సింగ్, పీవీ నరసింహారావు, డాక్టర్ ఎం.ఎస్.స్వా మినాథన్ కు పురస్కార్ ప్రకటించారు.

భారత రత్న నిబంధనలు..

భారత రత్న దేశంలోని అత్యున్నత పౌర పురస్కారం. ఏదైనా రంగంలో విశేష సేవలు అందించిన వారికి ఈ పురస్కారం ఇస్తారు. ఒక కేటగిరీలో ఒకేసారి ముగ్గురి కంటే ఎక్కువ మందికి భారత రత్న అవార్డు ఇవ్వకూడదు. రాజకీయాలు, కళలు, సాహిత్యం, సైన్స్ రంగాలు, శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలు, రచయితలు, సామాజిక సేవకులకు భారత రత్న అవార్డు ఇస్తారు. 'భారతరత్న' పురస్కారాన్ని 1954 జనవరి 2న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. స్వతంత్ర భారత తొలి గవర్నర్ జనరల్ చక్రవర్తి రాజగోపాలాచారి, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ వెంకట రామన్‌లకు తొలిసారిగా 1954లో ఈ గౌరవం దక్కింది.

## పీవీ 'కి భారతరత్న రావడం తెలుగుజాతి గర్వించదగ్గ విషయం - చంద్రబాబు.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 09:

పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటన తెలుగువారందరికీ గర్వకారణం చంద్రబాబు భారతరత్న బిరుదుకు పీవీ నరసింహారావు అన్ని విధాలా అర్హులుపీవీ.. పండితుడిగా, నాయకుడిగా, ఆర్థికవేత్తగా రాణించారురచయితగా, రాజనీతిజ్ఞుడిగా, బహుభాషావేత్తగా రాణించారు క్లిష్ట సమయంలో అసలైన నాయకత్వ పటిమ కనబరిచారుపీవీ ఆర్థిక సంస్కరణలు దేశాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టాయి. దేశం, రాష్ట్రం పట్ల పీవీ దార్శనికత స్ఫూర్తిదాయకం.

# బాలినేని పయన మెటు..?



# తెలుగు బిడ్డ"పివి"కి భారతరత్న

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 09:

దేశ చరిత్రలో తొలిసారి ఈ ఏడాదిలోనే ఐదుగురికి భారతరత్న ప్రకటించి కేంద్ర ప్రభుత్వం సరికొత్త రికార్డు సృష్టించింది. దీంతో ఒకే సంవత్సరంలో ఎక్కువమందికి దేశ అత్యున్నత పురస్కారం ప్రకటించినట్లయింది. భారతరత్న పురస్కారాలను మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌ను అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది.ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ 'ఎక్స్' వేదికగా తెలియజేశారు.



భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేసి కుంటుపడుతున్న ఎకానమీని తిరిగి పట్టాలెక్కించిన సంస్కరణ శీలి, బహుముఖ ప్రజ్ఞావంతుడు పీవీ నరసింహారావు. ఆయన హయాంలో ఆర్థిక వృద్ధి, ఎగుమతులు, అంతర్జాతీయ సంక్షోభాలకు ఎదురొడ్డి నిలవడం విదేశీ మారక ద్రవ్య నిల్వలు, సమాచార సాంకేతిక పురోగతి, స్టాక్ మార్కెట్లు, టెలీకమ్యూనికేషన్లు వంటి పలు రంగాల్లో ఆకాశమే హద్దుగా భారత్ చెలరేగింది. గతంలో ఆహారపదార్థాలు దిగుమతిలో అట్టడుగున ఉన్న భారత్ ఇవాళ అంతర్జాతీయ సమాజానికి పెద్ద ఎత్తున ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసే దేశంగా ఆవిర్భవించిందంటే పీవీ సంస్కరణలే కారణమని నిపుణులు చెబుతున్నారు.

పీవీ నరసింహారావు 1991 జూన్ నెలలో ప్రధానమంత్రి పీఠాన్ని అధిరోహించినప్పటికి భారత దేశంలో ఆర్థిక పరిస్థితులు మెరుగ్గా ఉండేవికావు. హరిత విప్లవం కారణంగా కొద్దిపాటి ఆహార స్వావలంబన సాధ్య పడినా, ఇతర రంగాలన్నీ దీనస్థితిలో ఉండటంతో దేశ స్థూల జాతీయోత్పత్తి మూడు శాతంగా కొనసాగుతుండేది. మరోవైపు ఇంటిని చక్కదిద్దుకునే దారి తెలియక 20 కోట్ల డాలర్ల రుణం కోసం 20 టన్నుల బంగారాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ స్విట్జర్లాండ్‌కు తాకట్టు పెట్టిన పరిస్థితి నెలకొంది.

ఇందిరా గాంధీ 1966లోనే సంస్కరణల కోసం విఫల ప్రయత్నం చేశారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్లు, కలర్ టీవీలను తీసుకువచ్చారు. కానీ అప్పటి పరిస్థితులు దృష్ట్యా ఆర్థిక సంస్కరణలపై ఎక్కువ దృష్టిసారించలేకపోయారు. ఇంతలో దేశ ఆర్థిక సమస్యలు పెరిగాయి. 1980ల్లో ఈ సమస్యలు మరింత రెట్టింపయ్యాయి. 1990 ఇవి తీవ్రరూపం దాల్చాయి.

1991 నాటికి భారతదేశం క్లోజ్డ్ ఎకానమీగా ఉండేది. అంటే ప్రతి నిర్ణయం ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుంది. ఎంత ఉత్పత్తి చేయాలి, ఎంత ఖర్చు చేయాలి, ఎంతమంది వినియోగించాలి అనే అంశాలన్నీ ప్రభుత్వమే చూసుకుంటుంది. ఈ వ్యవస్థనే పర్మిట్ రాజ్ లేదంటే లైసెన్స్ రాజ్ అంటారు. ఇందుకు భిన్నంగా ఓపెన్ ఎకానమీలో ప్రభుత్వ పెట్టుబడులను తగ్గించి, ప్రైవేటు సంస్థలను ప్రోత్సహించారు. ఈ ఆర్థిక సంస్కరణలను ప్రకటిస్తూ అప్పటి ఆర్థికమంత్రి మన్మోహన్ సింగ్ జులై 24, 1991న బడ్జెట్ ప్రవేశపెట్టారు.

దేశీయ మార్కెట్లో కంపెనీల మధ్య పోటీ పెంచుతామన్నారు. లైసెన్సింగ్ రాజ్ ముగిసింది. కంపెనీలకు నిబంధనలతో కూడిన పర్మిట్లు ఉండవని చెప్పారు. ఎగుమతులను ప్రోత్సహించడం, దిగుమతి లైసెన్సింగ్‌లో సడలింపులే లక్ష్యంగా బడ్జెట్‌లో పలు మార్పులు ప్రకటించారు. ఎగుమతులను ప్రోత్సహించడానికి 'దిగుమతి–ఎగుమతి విధానం'లో విదేశీ పెట్టుబడులను స్వాగతించారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉద్యోగాలు సృష్టిస్తాయని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఎగుమతి కోసం ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80 హెచ్‌హెచ్‌సి కింద పన్ను మినహాయింపు ఇచ్చారు. ఈ బడ్జెట్‌ను ఆధునిక భారతదేశ చరిత్రలో అతి పెద్ద నిర్ణయాల్లో ఒకటిగా పరిగణిస్తారు.


విద్యాశాఖను మానవవనరుల అభివృద్ధి శాఖగా మార్చడం, జైళ్ల శాఖలో సంస్కరణలు తేవడం, నవోదయ పాఠశాలల ఏర్పాటు, గురుకుల విద్యకు నాంది వంటి పలు సంస్కరణలను ఆయన తీసుకువచ్చారు. అయితే ఆర్థిక సంస్కరణలపైన పేదరికం, నిరుద్యోగం, అసమానతల నిర్మూలనలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారు.

## ఏపీలో ప్రజల మద్దతు

# వైసీపీకా..? టీడీపీకా..? -గెలుపేవరిది.?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 09: ఎన్నికల్లో గెలుపోటములు అన్నది సహజం. ప్రభుత్వాల పనితీరు, ప్రజా వ్యతిరేకత,సానుకూలత గెలుపోటములను నిర్దేశిస్తాయి. అయితే ఈ ఫలితాలను సర్వేలు ప్రభావితం చేస్తున్నాయి.గతంలో సర్వేలకు విశ్వసనీయత ఉండేది. ప్రీ పోల్స్,పబ్లిక్ పల్స్ అనేది పారదర్శకంగా కొనసాగేది. కానీ సర్వేలను సైతం రాజకీయ పార్టీలు ప్రభావితం చేస్తున్నాయి. సర్వే చేసే సంస్థలను.. రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ఫలితాలు ఇవ్వాలని బలవంతం పెడుతున్నాయి. ఈ క్రమంలో సర్వే సంస్థల ఫలితాలు గాడి తప్పుతున్నాయి.ప్రజాభిప్రాయం ఒకటైతే..అవి ఇచ్చే ఫలితాలు విరుద్ధంగా ఉంటున్నాయి.

2



# ప్రధాని నరేంద్ర మోదితో సీఎం జగన్ భేటీ.



ఆంధ్ర ప్రగతి న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 09: పార్లమెంటులోని ప్రధానమంత్రి కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోదీతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీతో ముఖ్యమంత్రి జగన్ భేటీ, ఆంధ్రప్రదేశ్ సంక్షేమం, అభివృద్ధి మాత్రమే ధ్యేయంగా సాగిన చర్చలు.

పోలవరం ప్రాజెక్టు కోసం పెండింగ్‌లో ఉన్న రూ. 17, 144 కోట్లు నిధులు జమ చేయాలని కోరారు.

ఎవరు ఎవరితో పొత్తు పెట్టుకున్నా.. సీఎం జగన్ టార్గెట్ ఏపీ అభివృద్ధి, సంక్షేమం మాత్రమే

ప్రధాని మోదితో సీఎం చర్చించిన ముఖ్య ఆంశాలు ఇవే:

1. పోలవరం ప్రాజెక్ట్‌లో కాంపొనెంట్ వారీగా సీలింగ్ ఎత్తివేయడానికి కేంద్ర ఆర్థికశాఖ అంగీకరించిందని, దీంతోపాటు ప్రాజెక్టు తొలివిడతను సత్వరమే పూర్తిచేయడానికి రూ.12,911కోట్ల నిధుల విడుదలకూ అంగీకరించిందని, ఈరెండు అంశాలు కేంద్ర కేబినెట్ ఆమోదం కోసం ఎదురుచూస్తున్నాయని, దీనిపై తక్షణమే దృష్టిపెట్టాలని కోరిన ముఖ్యమంత్రి.

2. అయితే పోలవరం మొదటి విడత పూర్తిచేయడానికి దాదాపు రూ.17,144 కోట్లు ఖర్చు అవుతాయని, ఇప్పటికే దీనికి సంబంధించిన ప్రతిపాదన కూడా జలశక్తిశాఖ పెండింగ్‌లో ఉందని వెంటనే పరిశీలించి ఆమోదం తెలపాలని కోరిన ముఖ్యమంత్రి.

3. 2014 జూన్ నుంచి మూడేళ్లపాటు తెలంగాణ రాష్ట్రానికి ఏపీ జెన్‌కో విద్యుత్ సరఫరా చేసిందని, దీనికి సంబంధించిన రూ.7,230 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వీటిని చెల్లించేలా చూడాలని కోరిన సీఎం.

4. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ప్రత్యేక హోదా సహా ఇతర హామీలను కూడా అమలు చేయాలని కోరిన సీఎం. రాష్ట్ర ఆర్థిక పురోగతికి ప్రత్యేక హోదా అవసరమని, పెట్టుబడులు రావడమే కాకుండా తద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు ఏర్పాడతాయన్న సీఎం.

5. రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించామని, ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉండేలా రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని, ఇప్పటికే కొన్ని కాలేజీల్లో తరగతులు కూడా ప్రారంభం అయ్యాయని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సీఎం. కాలేజీల ఏర్పాటుకు సంబంధించి తగిన సహాయ సహకారాలు అందించాలన్న సీఎం.

6. విశాఖ నగరాన్ని భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుతో అనుసంధానించేలా ప్రతిపాదించిన భోగాపురం, భీమిలి, రుషికొండ, విశాఖపట్నం పోర్టులను కలిపే 55 కిలోమీటర్ల 6 లేన్ల రహదారికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరిన సీఎం.

7. విభజన చట్టంలో పేర్కొన్న విశాఖపట్నం %--% కర్నూలు హైస్పీడ్ కారిడార్‌ను వయా కడప మీదుగా బెంగుళూరు వరకూ పొడిగించాలని, దీనిపై తగిన పరిశీలనలు పూర్తిచేసిన ఈ ప్రాజెక్టు సాకారం అయ్యేలా చూడాలని కోరిన సీఎం.

– కడప పులివెందుల ముదిగుబ్బ సత్యసాయి ప్రశాంతి నిలయం హిందూపూర్ కొత్త రైల్వేలైన్‌ను దీంట్లో భాగంగా చేపట్టాలని కోరిన సీఎం. ఈ ప్రాజెక్టు వల్ల వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతానికి చక్కటి కనెక్టివిటీ ఏర్పడుతుందన్న సీఎం.


8. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలపాలని ప్రధానిని కోరిన ముఖ్యమంత్రి.

# రోడ్డు భద్రతపై ఆర్ టి సి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

కనిగిరి ఫిబ్రవరి 9



రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ప్రజా రవాణా శాఖ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం చేపట్టారు.రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధి పాల్గొన్న కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ గురించి ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు.ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు.రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు.కనిగిరి ఆర్టిసి డిపో మేనేజర్ బి.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రస్తుత కాలంలో యువత ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాల కారణంగా మరణిస్తున్నారని తెలిపారు.ఇందుకు కారణం వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలను నడపడం ద్వారానే జరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని అన్నారు.ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి వాటిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చెప్పారు.అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.రహదారులు నీడ నిచ్చే చెట్లతో మెరిసిపోవాలే తప్ప రక్తపు మరకలుతో తడిసిపోకూడదనే ఉద్దేశంతో పాఠశాలలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సలర్ దేవరాజ్,పాఠశాల ప్రిన్సిపాల్ పెరియా నయగ మేరీ,సిస్టర్ ఎలిజీబెత్ రాణి, సిస్టర్ రాఖీని,డిపో అసిస్టెంట్ మేనేజర్లు,ప్రజా రవాణా శాఖ ఉద్యోగులు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# పవిత్రమైన దేవస్థానంలో ఏం జరుగుతుంది

**-బైరెడ్డి శబరి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 09:
శ్రీశైలం దేవస్థానం ప్రసాదంలో కోడి ఎముకలు,మాంసం ముక్కలు కనిపించాయని బైరెడ్డి శబరి పేర్కొన్నారు.భక్తులు శ్రీశైలం మల్లన్నను దర్శనం చేసుకోవాలంటే వారం రోజులు ముందు మాంసాహారులు ,మాంసం తినడం మానుకొని స్వామి వారిని దర్శించుకుంటారు.అలాంటి శ్రీశైలం స్వామి వారి ప్రసాదంలో మాంసం ముక్కలు,మాంసం రావడం ఇంత కన్న దుర్మార్గం ఏమీలేదని పేర్కొన్నారు.ఇటీవల పేకాట,మద్యం బాటిల్స్,మాంసం పట్టుకున్నారు.పవిత్రమైన శ్రీశైలం లో ఇన్ని జరుగుతున్న నేతలు,అధికారుల్లో చలనం లేకపోవడం దారుణం.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం .

ఆంధ్ర ప్రగతి మహానంది, ఫిబ్రవరి 09:



మహానంది మండలంలోని గాజులపల్లె,మహానంది, సబ్ స్టేషన్లలో శివరాత్రి సందర్భంగా మరమ్మత్తులు కారణంగా కొన్ని గంటల పాటు విద్యుత్ అంతయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, గాజులపల్లె,మహానంది,తిమ్మాపురం గ్రామాల్లో రైతులకు త్రీఫేస్ విద్యుత్ ఉదయం 9 గంటల వరకే ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు రైతులు సహకరించాలని కోరారు.

# మృతుని కుటుంబానికి 5 వేలు ఆర్థిక సహాయం.. జనసేన పార్టీ.



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 09:
మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని ముస్లిం కుటుంబానికి చెందిన వ్యక్తి అనారోగ్యం కారణంగా మృతి చెందారు. శుక్రవారం ఆ గ్రామానికి చెందిన జనసేన నాయకుడు మారెడ్డి రామయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించి, మృతుని కుటుంబానికి భరోసా అందించారు.ఈ సందర్భంగా మారెడ్డి రామయ్య మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు సాధన కోసం, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో,జనసేన పార్టీ అన్నివేళలా తోడుగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జన సైనికులు హరి, చందు,మల్లి, సాయి, రాజు, నర్సయ్య, కళ్యాణ్,నూర్ బాషా,సిమ్లా, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ప్రజల మద్దతు వైసీపీకా..? టిడిపికా..? గెలుపేవరిది.?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 09:
ఎన్నికల్లో గెలుపోటములు అన్నది సహజం. ప్రభుత్వాల పనితీరు, ప్రజా వ్యతిరేకత,సానుకూలత గెలుపోటములను నిర్దేశిస్తాయి. అయితే ఈ ఫలితాలను సర్వేలు ప్రభావితం చేస్తున్నాయి.గతంలో సర్వేలకు విశ్వసనీయత ఉండేది. ప్రీ పోల్స్,పబ్లిక్ పల్స్ అనేది పారదర్శకంగా కొనసాగేది. కానీ సర్వేలను సైతం రాజకీయ పార్టీలు ప్రభావితం చేస్తున్నాయి. సర్వే చేసే సంస్థలను.. రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ఫలితాలు ఇవ్వాలని బలవంతం పెడుతున్నాయి. ఈ క్రమంలో సర్వే సంస్థల ఫలితాలు గాడి తప్పుతున్నాయి.ప్రజాభిప్రాయం ఒకటైతే..అవి ఇచ్చే ఫలితాలు విరుద్ధంగా ఉంటున్నాయి. కొన్ని సర్వే సంస్థలు అయితే ఏకపక్షంగా ముందుకెళ్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నాయి. నిన్నటి వరకు ఏపీలో వైసీపీకి అనుకూలంగా సర్వే ఫలితాలు వచ్చాయి. ఇప్పుడు కొన్ని సంస్థలు విపక్షాలకు అనుకూలంగా ఫలితాలు ఇస్తుండడంతో..అసలు వాస్తవం ఏంటి? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

గతంలో జాతీయస్థాయిలో కొన్ని సర్వే సంస్థలకు మంచి పేరు ఉండేది.ప్రజాభిప్రాయాన్ని సక్రమంగా చెప్పడంలో అవి విజయం సాధించేవి. దేశంలో రెండు సర్వే సంస్థలకు అత్యధికంగా స్ట్రైక్ రేట్ ఉండేది. ఒకటి మై యాక్సిస్ ఇండియా, రెండు సి ఓటర్. ఈ సర్వే సంస్థలు సక్సెస్ రేట్లో ముందుకు సాగేవి. ఏపీలో సార్వత్రిక ఎన్నికలు సమీపించే సరికి ఈ రెండు సంస్థలు సర్వే చేపట్టాయి. టిడిపి, జనసేన కూటమికి అనుకూలంగా ఫలితాలు ఇచ్చాయి. ఈ ఫలితాలను వైసిపి శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. తప్పుడు సర్వేలు గా తేల్చి చెబుతున్నాయి. ఈ సర్వే సంస్థల ఫలితాలను విశ్వసించకూడదని వైసిపి అనుకూల మీడియా కథనాలు ప్రచురించడం విశేషం. అయితే మొన్నటి వరకు వైసిపికి కొన్ని సర్వే సంస్థలు అనుకూల ఫలితాలు ఇచ్చాయి. కానీ వాటిని ఎల్లో మీడియా పరిగణలోకి తీసుకోలేదు. ఇప్పుడు ఇండియా టుడే, సి ఓటర్ సంస్థ టిడిపికి అనుకూల ఫలితాలు ఇవ్వడంతో.. ఎల్లో మీడియా పతాక శీర్షికన ఈ సర్వే ఫలితాలను వెల్లడించడం విశేషం. ఒకటి మాత్రం నిజం. ఏపీలో వైసీపీ సర్కార్ ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. ప్రజాభిప్రాయం మారుతోంది. ఈ గుణపాఠాన్ని మరిచిపోయి ఇంకా పాత భ్రమలోనే వైసీపీ నేతలు ఉన్నారు. విశ్వసనీయతగా ఉన్న సర్వే సంస్థలు ఇచ్చిన ఫలితాలను బట్టి జాగ్రత్తలు తీసుకుంటే ఆ పార్టీకే మంచిది.



గత ఏడాదిగా ప్రజాభిప్రాయం మారుతూ వస్తోంది. సరిగ్గా ఏడాది కిందట జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. ఎమ్మెల్యే కోటా కింద జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం అనూహ్య గెలుపు టిడిపి ఖాతాలో పడింది. తరువాత విపక్షాలన్నీ ఏకతాటి పైకి వచ్చాయి. జనసేనతో టిడిపి పొత్తు పెట్టుకుంది. బిజెపి సైతం ఈ రూట్లోకి వస్తోంది. మరోవైపు షర్మిల రూపంలో ప్రమాదం పొంచి ఉంది. అటు వామపక్షాలు సైతం జగన్ అధికారానికి దూరం కావాలని కోరుకుంటున్నాయి. ఈ పరిణామాల క్రమంలో ప్రజల మూడ్ మారుతోంది. సర్వే సంస్థలు కూడా అవే చెబుతున్నాయి. ఈ క్రమంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ మేకపోతు గాంభీర్యంతో ముందుకు సాగితే మాత్రం ఆ పార్టీకే నష్టం.

# మన దేశానికి ప్రాణశక్తి మన జీవన విధానం.

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**



ఆంధ్ర ప్రగతి గడివేముల ఫిబ్రవరి 09:
మన దేశానికి ప్రాణశక్తి మన జీవన విధానం. సత్యం, ధర్మం మూలస్థంభాలుగా ఉన్న మన భారతీయ జీవన విధానం మీదనే మనదేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, మన ప్రాణ శక్తిని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గడివేముల నందు వెలసిన శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా వత్ససహిత గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాల అనంతరం నిర్వహించిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. గత మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఆమంచి వేంకటేశ్వర్లు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను అలరించాయి.ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారకులు చెంచు రామ్మోహన్ రావు, ఎంపిటిసి మహేశ్వర రెడ్డి, అర్చకులు చెన్నకేశవయ్య, కృష్ణమూర్తి, ప్రధానాచార్యులు యం. రామేశ్వర రావు, డీలర్ శ్రీనివాసులు, భజన మండలి అధ్యక్షులు బాల వీరాంజనేయులు, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి, భజన మండలి సభ్యులు ఈడిగ అచ్చెన్న, దేశం సంజీవరెడ్డి, దేశం నాగేశ్వర రెడ్డి, గాండ్ల నాగేశ్వరరావు, బిడుదూరి నాగేశ్వర రెడ్డి, దుబ్బా రామచంద్రారెడ్డి, దాశి నాగిరెడ్డి, షణ్ముఖసాయి, ఈపూరి లక్ష్మీనారాయణ, ఎన్. వెంకటేశ్వర్లుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాలినేని పయన మెటు..?

ఆంధ్ర ప్రగతి అమరావతి ఫిబ్రవరి 09:
మాజీ మంత్రి బాలినేని పయనమెటు? వైసీపీలో సర్దుకుపోవాల్సిందేనా? లేకుంటే ప్రత్యామ్నాయం చూసుకుంటారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది.బాలినేనిని హై కమాండ్ అచేతనం చేసిందని ప్రచారం జరుగుతోంది. గత కొద్దిరోజులుగా నిత్య అసమ్మతి వాదిగా మారిన బాలినేని విషయంలో.. జగన్ ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనకు ప్రాధాన్యత ఇస్తున్నట్టే చేసి.. నిర్వీర్యం చేసేలా వ్యవహరించారని టాక్ నడుస్తోంది. ఒకప్పుడు ఒంటి చేత్తో ప్రకాశం రాజకీయాలు నడిపిన ఆయన.. ఇప్పుడు పార్టీలో సర్దుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అటు ప్రత్యామ్నాయ అవకాశాలు లేక.. వేరే గత్యంతరం లేక.. ఆయన పార్టీలో కొనసాగే అనివార్య పరిస్థితులు కల్పించారని కూడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

వైసిపి ఆవిర్భవించిన తర్వాత మంత్రి పదవి ఉన్నా.. బాలినేని శ్రీనివాస్ రెడ్డి లెక్క చేయలేదు. జగన్ వెంట అడుగులు వేశారు. అందుకే 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ బాలినేని శ్రీనివాస్ రెడ్డికి తన మంత్రివర్గంలోకి తీసుకున్నారు. తన క్యాబినెట్లో అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. తొలి మూడు సంవత్సరాలు వీర విధేయుడుగా ఉన్న బాలినేని ఓ రేంజ్ లో రాజకీయాల నడిపారు. ఒంగోలు జిల్లాను తన కనుసన్నల్లోకి తెచ్చుకున్నారు. కానీ మంత్రివర్గ విస్తరణలో మాత్రం బాలినేనిని తొలగించారు. అదే జిల్లాకు చెందిన ఆదిమూలం సురేష్ ను కొనసాగించారు. అప్పటి నుంచి బాలినేని తీవ్ర మనస్తాపంతో ఉన్నారు. అయినదానికి, కాని దానికి అసంతృప్తి వ్యక్తం చేస్తూ జగన్ కు చికాకు తెచ్చి పెట్టారు. అప్పటినుంచి పక్కన పెట్టడం ప్రారంభించారు. ఒకవైపు బుజ్జగిస్తూనే.. మరోవైపు నిర్వీర్యం చేస్తూ వచ్చారు. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రకాశం జిల్లాలో ఏకాకిని చేశారు.ఇప్పటికే బాలినేని జిల్లా పార్టీపై పట్టు కోల్పోయారు. వ్యూహాత్మకంగా నాయకత్వం ఆయనను డీగ్రేడ్ చేస్తూ వచ్చింది. ఇప్పుడు ఏకంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి జిల్లా బాధ్యతలు అప్పగించింది. ఈ పరిణామాలతో బాలినేని మరింత ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో తన పెత్తనమే సాగాలనేది బాలినేని అభిమతం. అటు సీట్ల కేటాయింపులో సైతం తన ముద్ర ఉండాలని భావిస్తూ వచ్చారు. ఒంగోలులో పాతికవేల మందికి ఇళ్ల పట్టాలు అందజేస్తేనే పోటీ చేస్తానని ప్రకటించారు. సిట్టింగ్ ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డికి టికెట్ ఇవ్వాలని కోరారు. మాగుంటకు టికెట్ నో చెప్పిన హై కమాండ్.. ఇళ్ల స్థలాల భూ సేకరణకు మాత్రం రూ.201 కోట్ల నిధులు కేటాయించింది. అయినా సరే మాగుంట పేరును మరోసారి బాలినేని తెరపైకి తెచ్చారు. కానీ జగన్ పట్టించుకోలేదు. ఒంగోలు పార్లమెంట్ సమన్వయకర్త బాధ్యతలను చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఇచ్చి షాక్ ఇచ్చారు. ఇప్పుడు ఒంగోలు అసెంబ్లీ సీటు విషయంలో సైతం బాలినేనికి జగన్ హ్యాండ్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

అయితే ప్రస్తుతానికి బాలినేనికి ప్రత్యామ్నాయం లేదు. టిడిపిలో ఛాన్స్ లేదు. జనసేనలోకి వెళ్లినా టికెట్ దక్కుతుందన్న గ్యారెంటీ లేదు. ఇప్పుడు ఆయన ముందున్న కర్తవ్యం కాంగ్రెస్ పార్టీ. పీసీసీ పగ్గాలు షర్మిల అందుకున్న నేపథ్యంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడమే శ్రేయస్కరంగా అనుచరులు చెబుతున్నారు. ఒకవేళ ఒంగోలు అసెంబ్లీ సీటు బాలినేనికి కేటాయించుకుంటే ఆయన కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇటీవల ఒంగోలు మేయర్ గంగాడ సుజాత తో పాటు 25 మంది కార్పొరేటర్లు విజయవాడ వెళ్లి బాలినేని కలిశారు. ఒంగోలు రాజకీయాలపై చర్చించారు. బాలినేని ఎటువంటి నిర్ణయం తీసుకున్న తాము వెంట నడుస్తామని సంకేతాలు ఇచ్చారు. అయితే వైసిపి హై కమాండ్ తీసుకునే నిర్ణయానికి అనుగుణంగానే.. బాలినేని తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించే అవకాశం ఉంది.

# వ్యవసాయ రంగానికి చెందిన వ్యక్తులకు భారతరత్న ప్రకటించడం గర్వించదగ్గ విషయం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 09:



వ్యవసాయ రంగ అభివృద్ధికి పాటు పడిన ముగ్గురు వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బొజ్జా వెంకటరెడ్డి అగ్రికల్చరల్ ఫౌండేషన్ చైర్మన్ బొజ్జా దశరథరామిరెడ్డి.భారత దేశ మాజీ ప్రధానులు శ్రీ పి వి నరసింహరావు, చౌదరి చరణ్ సింగ్ గార్లు మరియు ఎం ఎస్ స్వామినాథన్ భారత రత్న అవార్డు పొందడం సంతోషంగా ఉంది. అవార్డులతో నాయకులను గౌరవించడంతో పాటు వ్యవసాయ అభివృద్ధికి పాటుపడే కార్యక్రమాలు పాలకులు చేపట్టాలని కోరుకుంటూ,బొజ్జా దశరథ రామిరెడ్డిచైర్మన్, బొజ్జా వెంకట రెడ్డి అగ్రికల్చరల్ ఫౌండేషన్, నంద్యాల.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు సిద్ధం చేయండి.

## -సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్- డా. కె.శ్రీనివాసులు.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 09:
శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చేస్తున్న విస్తృత ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా అన్నిరకాల ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అన్నపూర్ణ భవనం ప్రక్కన గల సీసీ కంట్రోల్ రూమ్ నందు జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారిచక్రపాణిరెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజుతో కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కలెక్టర్- డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ మార్చి 1 నుండి 11 వరకు 11 రోజులపాటు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తేలికగా మల్లన్న దర్శించుకుని సురక్షితంగా ఇంటికి చేరుకునే వరకు బాధ్యతాయుతంగా అధికారులకు అప్పగించిన పనులను నిర్వహించారు. ప్రధానంగా క్యూలైన్లు, త్రాగునీటి సదుపాయం, ట్రాఫిక్, వాహనాల పార్కింగ్, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్యం తదితర అంశాలపై అప్పగించిన విధులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిర్వర్తించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రద్దీ ప్రాంతాలలో ఉచిత వైద్యశిబిరాలతో పాటు వైద్యనిపుణులు, అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని డీఎంఅండ్‌హెచ్‌ఓను ఆదేశించారు. అలాగే దోమలను అరికట్టేందుకు ఫాగింగ్ మెటిరీయల్ సిద్ధంగా ఉండాలని మలేరియా అధికారిని ఆదేశించారు. శ్రీశైలంలోని పిహెచ్‌సి, దేవస్థానం ఆసుపత్రి, సున్నిపెంటలోని వైద్యశాల, శ్రీశైలంలో ఏర్పాటు చేసే తాత్కాలిక 30 పడకల ఆసుపత్రి 24 గంటలపాటు నిర్వహించేలా వైద్యసిబ్బందిని కేటాయించాలని డి.ఎం. అండ్ హెచ్.ఓను ఆదేశించారు. ముఖ్య ప్రదేశాలలో రెండు షిఫ్టులలో వైద్యులు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏడు 108 అంబులెన్సులు, పాదయాత్రమార్గములో ఒక అంబులెన్సును ఏర్పాటు చేయాలని సూచించారు. బ్రాహ్మణకొట్కూరు నుండి శ్రీశైలం వరకు గతంలో సూచించిన విధంగా 31 ప్రదేశాలలో తాత్కాలిక వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాతాళగంగ, లింగాలగట్టు ప్రాంతాలలో పుణ్యస్నానాలాచరించేందుకు అనుమతిస్తున్నామని, ఇందుకు ప్రతిపాదించిన గజ ఈతనిపుణులు, అవసరమైన లైఫ్ జాకెట్లు, పుట్టీలు, తాత్కాలిక టాయిలెట్లు, డ్రస్సింగ్ గదులు ఏర్పాటు చేసుకునేలా చర్యలు



తీసుకోవాలని మత్స్యశాఖ అధకారులను, దేవస్థానం పారిశుధ్య విభాగపు సహాయ కార్యనిర్వహణాధికారులను కలెక్టర్ ఆదేశించారు.

శివదీక్షా భక్తులు ఇబ్బందులు ఎదుర్కొకుండా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, కార్యనిర్వహణాధికారివారిని సూచించారు.

రవాణా సౌకర్యాల నిమిత్తం ఆంధ్ర ప్రాంతం నుండి 500 బస్సులు, తెలంగాణా నుండి 450 బస్సులు, కర్ణాటక రాష్ట్రం నుంచి 170 బస్సులు కండిషన్‌లో ఉన్న బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు సంబంధిత రీజినల్ మేనేజర్లు కలెక్టర్‌కు వివరించారు. అలాగే మార్గమధ్యములోని ముఖ్య కూడళ్ళలో క్రేన్లు, అవసరమైన మెకానిక్‌లను ఏర్పాటు చేయాలని సంబంధిత ఆర్టీసీ ఆర్.ఎం.లను ఆదేశించారు. వీఐపీలు, వీవీఐపీలు, విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి వసతి ఏర్పాట్లలో ఎలాంటి సమస్యలు రాకుండా దేవస్థాన గదులు మరియు ప్రవైటు సత్రాలలోని 35 శాతం గదులను స్వాధీనం చేసుకోవాలని ఆత్మకూరు ఆర్‌డిఓను ఆదేశించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు క్షేత్రానికి చేరుకుంటారని, ఎక్కడ పారిశుధ్యలోపం లేకుండా అవసరమైన పారిశుధ్య సిబ్బందిని కేటాయించుకుని దేవస్థాన శానిటేషన్ సిబ్బందితో సమన్వయం చేసుకుని పారిశుధ్యలోపం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిపిఓను, జిల్లా పరిషత్ సీఈఓను కలెక్టర్ ఆదేశించారు. అన్నదానశిబిరాలు, రద్ధీ కూడలి ప్రాంతాలలో అధిక పారిశుధ్య సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని డీపీఓను ఆదేశించారు. ఆత్మకూరు నుండి దోర్నాల వరకు రోడ్డు ప్యాచింగ్ మరమ్మతులు, రేడియం స్టిక్కర్లు, రోడ్డుకిరువైపులా మట్టితో చదును చేసే పనులు వెంటనే ప్రారంభించాలని ఆర్‌అండ్‌బి ఈఈని కలెక్టర్ ఆదేశించారు.

మార్చి 1 నుండి 11వ తేదీ వరకు అత్యధిక సంఖ్యలో భక్తులు క్షేత్రానికి వచ్చే అవకాశం ఉన్నందున అదనపు సౌకర్యాలు



కల్పించడంతో పాటు సిబ్బంది మొత్తం అప్రమత్తంగా వుండి, భక్తులకు సేవలు అందించే కార్యక్రమంలో నిమగ్నం కావాలన్నారు.

ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు మాట్లాడుతూ భక్తులకు సులభంగా స్వామివారి దర్శనం అయ్యేలా నాలుగు రకాల క్యూలైన్లను ఏర్పాటు చేశామని కలెక్టర్‌కు వివరించారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలలో 20 శాతం అదనంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు తగ్గ ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు వివరించారు. మహాశివరాత్రి పర్వదినం రోజు 1.10 లక్షల మంది స్వామివార్లను దర్శించుకునే అవకాశం ఉన్నందున, అందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అలాగే దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారిచక్రపాణిరెడ్డి మాట్లాడుతూ భక్తులకు అందించే స్వామిఅమ్మవార్ల లడ్డూ ప్రసాదాలను 35 లక్షల వరకు తయారు చేస్తున్నామన్నారు. మార్చి 8వతేదీ మహాశివరాత్రిపర్వదినాన్ని పురస్కరించుకుని సాయంకాలం ప్రభోత్సవం అనంతరం రాత్రి 10 గంటల నుండి పాగాలంకరణ, లింగోద్భవ కాల మహాన్యాస రుద్రదాభిషేకం, అర్ధరాత్రి 12 గంటలకు కల్యాణోత్సవం తదితర వైదిక కార్యక్రమాలన్నీ సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తామన్నారు. మరుసటి రోజు రథోత్సవం, తెప్పోత్సవం ఉంటాయని కలెక్టర్‌కు వివరించారు. ప్రధానంగా త్రాగునీటికి ఇబ్బంది లేకుండా గుర్తించిన ప్రదేశాలలో ట్యాంకర్లు, నీటికొళాయిలు ఏర్పాటుకు దేవస్థానం ఈఈ వి. రామకృష్ణతో సమన్వయం చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 11 రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాలకు దాదాపు 10 లక్షల మందికి పైగా భక్తుల వచ్చే అవకాశం ఉన్నందున మొబైల్ నెట్ వర్క్ సరిపోయే విధంగా ఏపి ఫైబర్ నెట్ వారితో సమన్వయం చేసుకొని, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని బీఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు. కల్తీ ఆహారపదార్థాలు నియంత్రించేందుకు లేబరు కమీషనర్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లను టీమ్‌గా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా అన్ని జోన్లకు నిరంతరాయ విద్యుత్ ఏర్పాటు చేయాలని ఏపిఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పి కె. రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ దోర్నాల నుంచి ట్రాఫిక్ అంతరాయం లేకుండా మార్గమద్యంలో కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా సిస్టమును డెవలప్ చేసుకోవాలన్నారు. శ్రీశైలం ముఖద్వారం %--% సాక్షిగణపతి ప్రదేశాలలో వాహనాలు నిలపకుండా చర్యలు చేపట్టాలని దేవస్థానం, అటవీశాఖ అధికారులకు సూచించారు. సాక్షిగణపతి ప్రదేశంలో రోడ్డుకిరువైపులా తాత్కలికంగా గ్రావెల్ వేసి విస్తరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. క్యూలైన్లలో భక్తులు తొక్కిసలాటలు లేకుండా అవసరమయ్యే మంచినీరు, చంటిపిల్లలకు పాలు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కార్యనిర్వహణాధికారిని సూచించారు. భారీ వాహనాలను అటవీమార్గంలో అనుమతించకుండా డైవర్ట్ చేసే విధంగా ప్రకాశం, నాగర్ కర్నూలు, కర్నూలు జిల్లాలలో విస్తృత ప్రచారం చేయాలని ట్రాన్స్‌ఫోర్ట్, సంబంధిత ట్రాఫిక్ డిస్పీలను ఆదేశించారు. గతంలో మాదిరిగానే ఏర్పాటు చేసిన 75 సీసీ కెమెరాలతో పాటు అదనంగా అవసరమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలతో కవరేజ్ చేయడంతో పాటు డ్రోన్ కెమెరాలతో కూడా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తూ తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్‌కు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పార్కింగ్ ప్రదేశాలలో దాదాపు 5వేల వాహనాలను నిలుపుదల చేసేందుకు అవకాశం ఉందన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి తాను, కలెక్టర్ నిరంతరం పర్యవేక్షిస్తూ తగు చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ యంత్రాంగానికి అన్నిశాఖల అధికారులు సహకరించాలని ఆయన కోరారు. పాగాలంకరణ ముగిసిన వెంటనే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రవాణా సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు.

అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో టోల్‌గేట్, వలయ రహదారి ( రింగురోడ్డు) యజ్ఞవాటిక పార్కింగు ప్రదేశం, మల్లమ్మ కన్నీరు ప్రాంతం. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రక్కన గల పార్కింగు ప్రదేశం, ఆర్టీసీ బస్టాండు ప్రాంతం మొదలైన ప్రదేశాలను పరిశీలించారు. అన్ని పార్కింగు ప్రదేశాలలో కూడా అవసరమైన సదుపాయాలు ఉండాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డి.ఆర్.ఓ పద్మజ, ఆత్మకూరు ఆర్‌డిఓ మిరియాల దాసు, అన్నిశాఖల జిల్లా అధికారులు, మార్కాపురం, దోర్నాల, తెలంగాణా, కర్ణాటక ప్రాంతాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు పాటించండి... సురక్షితంగా గమ్యం చేరండి.

**-సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. -ఆటోలలో పరిమితికి మించి ప్రయాణించడం ప్రమాదకరం.**

**-హెల్మెట్ ధరించండి..ప్రాణాలు కాపాడుకోండి. -అతివేగం అత్యంత ప్రమాదకరం.**

నంద్యాల జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా ట్రాఫిక్ పోలీస్ వారు మరియు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నంద్యాల టౌన్ డిఎస్పి రవీంద్రనాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నిబంధనల గురించి మరియు నిబంధనలు పాటించకపోవడం వలన కలిగే నష్టాలను డ్రైవర్లకు వివరించడం జరిగింది. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించరాదని, డ్రైవింగ్ లైసెన్స్ ,ఇన్సూరెన్స్, వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ మొదలగునవి కలిగి ఉండాలని,మోటర్ సైకిల్ పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తద్వారా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని , ప్రతి ఒక్కరూ వాహనాలకు ఇన్సూరెన్స్ , రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్, డ్రైవింగ్ లైసెన్స్ మొదలగు ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ప్రమాదాలు అతివేగం,మద్యం సేవించి వాహనం నడపడం జరుగుతున్నాయని, మోటార్ సైకిల్ పై అతివేగంగా ప్రయాణించరాదని తద్వారా మీకు ప్రమాదం జరగడమే కాకుండా ఎదుటివారికి కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. కావున వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేయడమైనది.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ గారు, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ నాయక్, రెడ్ క్రాస్ నుండి దస్తగిరి గారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు అతివేగంతో ప్రయాణించరాదని, పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం వలన ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువ ప్రాణనష్టం జరుగుతుందని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని లేనిచో ఫైన్ వేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ యూనిఫామ్ ధరించాలని మరి విశేషంగా తమ వృత్తిని ప్రేమించాలని , ప్రమాదాలు సంభవించకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రజలను సురక్షితంగా గమ్యం చేర్చాలని తెలియజేశారు.

నంద్యాల జిల్లా పోలీస్ వారు మరియు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వారు ఎన్నో మార్లు విద్యార్థిని విద్యార్థులకు కళాశాలలోనూ, స్కూల్లోనూ , ప్రజలకు మరియు ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, అతివేగంగా వెళ్ళరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ,పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించరాదని, మద్యం సేవించి వాహనం నడపరాదని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డుకు ఎడమవైపున మాత్రమే ప్రయాణించాలని ఇలా ట్రాఫిక్ నిబంధనల గురించి ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కొంతమంది నిర్లక్ష్యం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, మీరు చేసే చిన్న తప్పిదం వలన మీకు మాత్రమే కాకుండా ఇతరులకు కూడా ప్రమాదం సంభవించడం వలన



ప్రాణ నష్టం జరుగుతుందని కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని తెలియజేయడం జరిగింది. కావున ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమం నందు నంద్యాల టౌన్ డిఎస్పితో పాటు నంద్యాల పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ గారు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిశంకర్ నాయక్, రెడ్ క్రాస్ సంస్థ నుండి దస్తగిరి నంద్యాల టౌన్ ఎస్ఐ లు, ట్రాఫిక్ ఎస్ఐ లు వారి సిబ్బంది, కొందరు డ్రైవింగ్ స్కూల్ యజమానులు ఆటో డ్రైవర్లు , పట్టణ ప్రజలు పాల్గొన్నారు.





# స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 09:
నంద్యాల జిల్లాలోని గ్రామాలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు 12 నుండి 22 నెలల వరకు పెండింగ్ వేతనాలు ఉన్నాయని వెంటనే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి.ఏసురత్నం జిల్లా సహాయ కార్యదర్శి వి. బాల వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో పరిశుభ్రత చేస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ ప్రజలను అంటురోగాల బారిన పడకుండా నిత్యం సేవలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు నెలలు తరబడి వేతనాలు అందక కుటుంబాల పోషణ కష్టంగా మారిందని అన్నారు.15వ ఫైనాన్స్ నిధులు వచ్చి నెల కావస్తున్న ఆ నిధులలో స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వం సర్కులర్ ఇచ్చిన నేటికీ గ్రామపంచాయతీలలో అధికారులు వేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. అధికారులు రెండు నెలలు మూడు నెలలు మాత్రమే వేతనాలు పెడుతూ పూర్తిస్థాయిలో వేతనాలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పూర్తిస్థాయి పెండింగ్ వేతనాలు ఇవ్వమని అడిగితే మీరు పని చాలించుకోండి మాకు అక్కర్లేదని చెప్పేసి స్వచ్ఛభారత్ కార్మికులను భయపెడుతున్నారన్నారు.ఈ విషయము జిల్లా పంచాయతీ అధికారికి తెలియజేసిన ఎలాంటి చర్యలు లేవు నెలలు తరబడి వేతనాలు అందకపోతే కుటుంబాల పోషణ పిల్లల చదువులు వైద్యము ఎలా జీవిస్తారని ఆలోచన కూడా అధికారులకు లేదన్నారు.ఇచ్చే అతి తక్కువ వేతనాలు నెలనెల రాకపోతే కుటుంబాల పోషణ కష్టంగా ఉంటుందని, నిత్యవసర వస్తువుల ధరలు వందల రెట్లు పెరిగిన స్వచ్ఛభారత్ కార్మికుల వేతనాలు పెరగడం లేదు, ప్రభుత్వ నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చినటువంటి జీవో నెంబర్ 680 ప్రకారం పదివేల వేతనం ఇవ్వాల్సి ఉండగా అధికారులు జీవోలను అమలు చేసే పరిస్థితి లేదన్నారు.అనేక గ్రామపంచాయతీలలో స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేస్తూ కాలయాపన చేస్తున్నారని,జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని స్వచ్ఛభారత్ కార్మికులకు వేతనాలు అందే విధంగా చూడాలని కోరారు.

# ప్రతి విద్యార్థి చేత ఆల్బెండజోల్ మాత్రను మింగించండి.

## -జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం/నంద్యాల , ఫిబ్రవరి 09: ప్రతి విద్యార్థి చేత ఆల్బెండజోల్ మాత్రను మింగించి చిన్నారుల ఆరోగ్యాన్ని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం శ్రీశైలం జిల్లా పరిషత్ హైస్కూల్ లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం ఆరు నెలలకు ఒకసారి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించి 1-19 సంవత్సరాల లోపు పిల్లలందరిచే ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ను మింగిస్తున్నామన్నారు. జిల్లాలోని కళాశాలలు, పాఠశాలల్లో మొత్తం 4,11,270 పిల్లలు ఉన్నట్లు గుర్తించామని, అంగన్వాడీలు, పాఠశాలల ఉపాధ్యాయులు పిల్లలందరిచే ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ను తప్పనిసరిగా మింగించాలన్నారు. 1-2 సంవత్సరాల వయసు చిన్నారులకు సగం మాత్ర మెత్తగా నూరి తల్లి పాలతో కలిపి చెంచా ద్వారా ఇవ్వాలని, 2-19 సం. వయసు పిల్లలలు మధ్యాహ్నము భోజనం తరువాత ఒక మాత్రను పూర్తిగా చప్పరించి నమిలి మింగించేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలకు గైరు హాజరైన విద్యార్థులకు ఈనెల 16 వ తేది మాప్ అప్ రౌండ్ లో మాత్రలువేసేందుకు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం



విద్యార్థుల చేత ఆల్బెండజోల్ మాత్రలను మింగించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. జఫరుల్లా, పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డా. షెహనాజీ, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## యూ. బొల్లవరం గ్రామంలో టీడీపీని వీడి వైస్సార్సీపీలో చేరిన 30 కుటుంబాలు.



ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 09: మహానంది మండలం యూ. బొల్లవరం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు టీడీపి ని వీడి వైస్సార్సీపీ లో చేరారు వీరందరికి శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు %డ% అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్ శిల్పా చక్రపాణి రెడ్డి వైస్సార్సీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు, పార్టీలో చేరిన వారికి ఎల్లప్పుడూ అండగా తోడుగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు, వైస్సార్సీపీ చేరిన వారిలో మేకల ఖాదరయ్య, మద్దిలేటి, వెంకట సుబ్బయ్య, చిన్న ఖాదరయ్య, నాగేష్, రాముడు, సుబ్బారావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా బొల్లవరం గ్రామంలో నూతనంగా వేసిన సీసీ రోడ్ల శిలా ఫలకాలను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈయొక్క కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకుడు శిల్పా భువనేశ్వర రెడ్డి గారు, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, జడ్పీటీసీ కె.వి.ఆర్ మహేశ్వర రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర రెడ్డి, బొల్లవరం గ్రామ నాయకులు బండి రమణయ్య, శ్రీను, షరీఫ్ తదితర వైస్సార్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 12న హలో యువత ఛలో జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 09: గడివేముల మండలంలోని జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీపై శుక్రవారం నాడు నంద్యాల ఆర్డీఓ మల్లిఖార్జున రెడ్డికి ప్రజా సంఘాల నేతలు రాజునాయుడు , శేక్ రియాజ్ , రవీంద్ర నాయక్ , నాగ నవీన్ , ఖాధర్ భాషా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా గడివేముల గ్రామంలోని జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ భారీ వాహనాలు గ్రామంలోనికి ప్రవేశించడం ద్వారా ప్రజలు దుమ్ము - దూళితో శ్వాసకోస వ్యాధులు - రోగాలతో ఇబ్బందులు పడుతున్నారనీ, పెద్ద పెద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని , ఈ ప్రమాదాలలో ఇప్పటి వరకు 5మంది చనిపోయారనీ , గ్రామంలోని రోడ్లు చాలా ఇరుకుగా ఉండి జన సంచారం చాలా ఎక్కువగా ఉంటుందనీ , అలాగే ఈ వాహనాల ప్రమాదంలో చనిపోయిన - వికలాంగులుగా మారిన కుంటుంబాలకు ఎక్ష్రేషియా చెల్లించాలని నేతలు ఆర్డీఓ మల్లిఖార్జున రెడ్డికి ఫిర్యాదు చేశారు. గతంలో నుండి ఎన్నో సార్లు మేము ప్రజా సంఘాలుగా ఉధ్యమాలు చేసిన యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనీ వారు తెలియజేశారు. స్పందించిన నంద్యాల ఆర్డీఓ ఖచ్చితంగా అధికారులతో మాట్లాడి సమష్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం ప్రజా సంఘాల నేతలు రామినేని రాజునాయుడు , శేక్ రియాజ్ , రవీంద్రనాయక్ , నాగ నవీన్ , ఖాదర్ భాషాలు మాట్లాడుతూ ఎన్ని ఆందోళనలు - ధర్నాలు - నిరసనలు చేసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న జిందాల్ ఫ్యాక్టరీ యాజమాన్య వైఖరి నశించాలన్నారు. జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ సమష్యలపై ఈనెల 12వ తేదీన ఛలో జిందాల్ ఫ్యాక్టరీ అనే కార్యక్రమంతో భారీ నిరసన - దీక్ష కార్యక్రమం చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి గడివేముల ప్రజలు , యువత , బిలకలగూడూరు ప్రజలు తరలిరావాలని కోరారు.



## మాజీ ప్రధాని 'పివి'కి భారతరత్న రావడం తెలుగు వారికి గర్వకారణం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 09: మాజీ ప్రధాని మన తెలుగుబిడ్డ పీవీ నరసింహారావుకు "భారత రత్న" అవార్డ్ రావడం ఎంతో సంతోషాదాయకం అని నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి ఎన్.ఎమ్.డి ఫరూక్ అన్నారు. మన నంద్యాల నియోజకవర్గం నుండి ఎంపీగా 5 లక్షల మెజారిటీతో గెలిచి ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు స్ఫూర్తిదాయకం. పీవీ గారు తెలివైన రాజకీయ నాయకులు, నిజమైన స్టేట్స్మెన్, ప్రధానిగా ఆయన తీసుకువచ్చిన ఆర్థిక విధానాల వల్ల దేశాభివృద్ధి పుంజుకుంది. పీవీ హయాంలో పనిచేయడం, ఆయన సాన్నిహిత్యం తో రాజకీయాల్లో ఎన్నో మేలుకువలు నేర్చుకున్నానని గుర్తుచేసుకున్నారు.

## తిమ్మాపురం గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి.





ఆంధ్ర ప్రగతి మహానంది ఫిబ్రవరి 09: మహానంది మండలం తిమ్మాపురం గ్రామం అభివృద్ధి కొరకు 35.20 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో నిర్మించి పూర్తి అయిన సీసీ రోడ్లను, డ్రైనేజీ కాలువకు సంబందించిన శిలా ఫలకాలను నేడు శ్రీశైలం శాసన సభ్యులు %డ% ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎథిక్స్ కమిటీ చైర్మన్ శిల్పా చక్రపాణి రెడ్డి ప్రారంభించారు. అనంతరం 9 లక్షల రూపాయలతో తిమ్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే గారు స్థానిక ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్వినితో ప్రారంభించారు. తిమ్మాపురం గ్రామస్తులు కొందరు వారి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తేవగానే సానుకూలంగా స్పందించి సంబంధింత జిల్లా అధికారులకు త్వరతిగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈయొక్క కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు శ్రీ శిల్పా భువనేశ్వర రెడ్డి గ్రామ సర్పంచ్ శ్రీ లక్ష్మి, తిమ్మాపురం గ్రామ వైస్సార్సీపీ నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి, నాగ భూపాల్ రెడ్డి, పగడాల రాజు మరియు స్థానిక, మండల ప్రజా ప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీలు బిజెపి వైపు.

### -చాబోలు లో బిజెపి లో చేరిన మైనార్టీలు.

### -మోది హయాంలో దేశంలో అభివృద్ధి చెందుతుంది.



నంద్యాల ఫిబ్రవరి 09: దేశంలో అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో జరుగుతుందని చాబొలు మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు అధ్వర్యంలో చాబోలు గ్రామంలో మైనార్టీ మహిళా నాయకురాలు హసీనా సమక్షంలో మైనార్టీలు బిజెపి లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా దేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి పదంలో తీసుకొని పోతున్నారని అన్నారు. మైనార్టీలు బిజెపి కి వ్యతిరేకం కాదన్నారు. ప్రజలకు కావల్సింది అభివృద్ధి మాత్రమే అన్నారు. బిజెపి ప్రభుత్వంలో ఎన్నో పదకాలు అమలుచేస్తున్నారని పేర్కొన్నారు. కరోనా విపత్తులో వ్యాక్సిన్ ఇచ్చి ఎందరో ప్రాణాలు కాపాడారు అన్నారు. పేదలు కడుపునిండా తినడానికి ఉచిత బియ్యం ఇస్తున్న ఘనత బిజెపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ రోజునుంచి బిజెపి చేస్తున్న పథకాలు ఇంటింటికీ వెళ్ళి ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. మైనార్టీ మహిళా మొదటి రోజు నిర్వహించిన పల్లెకు పోదాం కార్యక్రమం ను ప్రారంభించి మైనార్టీలను పార్టీలో చేర్పించడం శుభసూచకంగా భావిస్తున్నారు.

## టీడీపీ తోనే సమగ్ర అభివృద్ధి సంక్షేమం 38 వార్డు టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 09: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్ఎండి ఫరుక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం డి ఫిరోజ్, సూచనల మేరకు 38 వార్డు వైయస్సార్ నగర్ నందు 3వ రోజు వార్డు పర్యటన భాగంగా "బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని డోర్ టు డోర్ క్యాంపెన్ నిర్వహించిన 38 వార్డు టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ నగర్ తెలుగుదేశం నాయకులు తాటికొండ మహేష్,1వ వార్డు ఇంచార్జి గురు ప్రసాద్ శివకుమార్,మహేష్, విజయ్ కుమార్, వడ్డే నాగేంద్ర మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తెలుగు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

